రాజమహేంద్రవరం,సెప్టెంబరు-24:

మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకు వెల్లుచున్నారని రాష్ట్ర మహిళ,శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి తానేటి వనిత అన్నారు.మంత్రి మంగళవారం రాజమహేంద్రవరం విచ్చేసిన సందర్భంగా నగరంలో ప్రకాష్ నగర్ ప్రాంతంలో నిర్మించిన మహిళ రిక్రియేషన్ క్లబ్ ను మంత్రి ప్రాంభించారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ మహిళల బాధ్యత చాలా విలువైనదని వారు సమాజానికి ప్రత్యేకంగా గాని పరోక్షంగా గాని ఎన్నో సేవాలు అందిస్తున్నారని అన్నారు.మహిళలు ఇంటిని చక్క బెట్టుకొని కాళీగా ఉన్న కొద్ధీ సమయాన్ని కూడా వృదాచేయకుండా సామాజిక కార్యక్రమంలో పాల్గోవటం అభినందనీయమని అన్నారు.పిల్లలకు విద్య తో పాటు సామాజిక కార్యక్రమాలు కూడా అలవర్చలని అన్నారు.అభివృద్ధి చెందుతున్న తరుణంలో పిల్లలకు బంధువుల పట్ల,పేఎద్ధవారి పట్ల ఏ విధంగా ఉండాలన్న విషయాలు నేర్పించాలని తెలిపారు. సమాజంలో ఆడపిల్లల పై జరుగుతున్న విషయాలు వారికి వివరించాలని అన్నారు.పిల్లల పట్ల స్నాహాభావంతో వుంటూ సమాజంలో జరుగుతున్న ఇబ్బందులు వాటి పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించాలని అన్నారు.పిల్లలు సెల్ ఫోన్లుకు పూర్తిగా అలవాటు పడకుండా చూడాలని అన్నారు.సెల్ ఫోన్లు ఎంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకు మాత్రమే ఉపయుగించు కునేవిధంగా వుండేలాచూడలని అన్నారు.మహిళలు క్లబ్ లో సభ్యులు సమాజ సేవలకు అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని ఇంకా మెరుగైన సేవలు అందించాలని అన్నారు.మహిళలకు ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు.ఈ సందర్భంగా రాజానగరం శాసన సభ్యులు మరియు రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ జక్కంపూడి.రాజా మాట్లాడుతూ ఈ క్లబ్ ఏర్పడి 60 సం"కావస్తున్నదని ఇక్కడ క్లబ్ నుండి ప్రజలకు ఎన్నో సేవలు అందించారని అన్నారు.నా తల్లి శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి కూడా క్లబ్ మెంబరు గా ప్రజలకు ఎన్నో సేవలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడపాటి షర్మిల,డి.సౌ0దర్యాలహరి,గంటి సర్వ లక్ష్మి,హెూత శాంత,హెూత సీత రామ శాస్త్రీ,క్లబ్ సభ్యులు మరియు డి.ఎస్.పి-రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు